అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 08, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :27 | పేజీలు :04


## ప్రాణంతీసిన చేపల వేట..

- నీట మునిగి ఇద్దరి మృతి
- మేచరాజుపల్లి శివారు కుమ్మరి కుంటలో ఘటన
- మృతులిద్దరిదీ పెద్దతండా..



02

## ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే బైపాస్ లైన్..

- కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సానుకూలం
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ
- సెంట్రల్ మినిస్టర్‌ను హైదరాబాద్‌లో కలిసిన మంత్రులు సురేఖ, సీతక్క
- ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులపై వినతి
- సానుకూలంగా స్పందిచారన్న ఎంపీ కావ్య

04



ప్రమాదానికి కొద్ది గంటల ముందు కుటుంబ సభ్యులతో ప్రవీణ్ సెల్ఫీ

కుమారుడి మృతదేహాన్ని హత్తుకొని విలపిస్తున్న కృష్ణవేణి

- బాధితుల స్వస్థలం మానుకోట జిల్లా మేచరాజుపల్లి
- వరంగల్ నుంచి స్వగ్రామం వెళ్తుండగా దారుణం
- మృతుడు ప్రవీణ్ ఎల్ఐసీలో డవలప్‌మెంట్ ఆఫీసర్
- 2021లోనూ కొంకపాక సమీపంలో ఇదే తరహా ప్రమాదం
- కారు కాలువలో పడి ముగ్గురు దుర్మరణం

# దారుణం

- డ్రైవింగ్‌లో చెస్ట్ పెయిన్
- ఎస్సారెస్పీ కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

- నీటిలో మునిగి మరణించిన తండ్రీ, కూతురు, కుమారుడు
- ప్రాణాలతో బయటపడిన భార్య కృష్ణవేణి
- కొంకపాక శివారులో ఘోర ప్రమాదం

02

విధి ఆ కుటుంబాన్ని పగబట్టింది. భర్తతోపాటు ఇద్దరు పిల్లలను రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. తాను ఎవరి కోసం బతకాలంటూ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్న బాధితురాలి ఆక్రందనలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. ఈ విషాద ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక శివారు ఎస్సారెస్పీ కెనాల్ వద్ద చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు కెనాల్‌లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (35)తోపాటు కూతురు సాయి చరిత (4), కుమారుడు హర్షవర్ధన్ (2) నీటిలో మునిగి చనిపోయారు. భార్య కృష్ణవేణిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. ఇదిలా ఉంటే.. 2021 ఫిబ్రవరి 10న కొంకపాక శివారులోని ఎస్సారెస్పీ కాలువలో కారు బోల్తాపడి ముగ్గురు మృతి చెందిన సంగతి తెలిసిందే. - అక్షరదర్బార్, వరంగల్



## రాజీమార్గమే మేలు

05

- మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు
- తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం



## సార్‌ొచ్చారు

ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్ కుమార్

02



## ఓరుగల్లు రుద్రమలు



03

- అతివలే ప్రగతి సారధులు
- జిల్లాలో ఉన్నతాధికారులంతా మహిళలే..
- కీలక శాఖలన్నింటిలో వారిదే హవా..
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

శనివారం
08.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# కబళించిన మృత్యువు

- ఎస్సారెస్పీ కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- నీటిలో మునిగి మరణించిన తండ్రీ, కూతురు, కుమారుడు
- ప్రాణాలతో బయటపడిన భార్య కృష్ణవేణి
- కొంకపాక శివారులో ఘోర ప్రమాదం
- డ్రైవింగ్‌లో చెస్ట్ పెయినే కారణం
- బాధితులు మానుకోట జిల్లా మేచరాజుపల్లి వాస్తవ్యులు
- వరంగల్ నుంచి స్వగ్రామం వెళ్తుండగా ఘటన
- మృతుడు ప్రవీణ్ ఎల్ఐసీలో డెవలప్‌మెంట్ ఆఫీసర్
- 2021లోనూ కొంకపాక సమీపంలో ఇదే తరహా ప్రమాదం
- కారు కాలువలో పడి ముగ్గురు దుర్మరణం

అక్షరదర్బార్, వరంగల్: విధి ఆ కుటుంబాన్ని పగబట్టింది. భర్తతోపాటు ఇద్దరు పిల్లలను రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. తాను ఎవరి కోసం బతకాలంటూ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్న బాధితురాలి ఆక్రందనలు ప్రతి ఒక్కరినీ కంటతడి



ప్రమాదానికి ముందు కుటుంబ సభ్యులతో ప్రవీణ్ సెల్ఫీ

పెట్టించాయి. ఈ విషాద ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక శివారు ఎస్సారెస్పీ కెనాల్ వద్ద చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కెనాల్‌లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మహబూబా బాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (35)తోపాటు కూతురు సాయి చరిత (4), కుమారుడు హర్షవర్ధన్ (2) నీటిలో మునిగి చనిపోయారు. భార్య కృష్ణవేణిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. ఇదిలా ఉంటే.. 2021 ఫిబ్రవరి 10న కొంకపాక శివారులోని ఎస్సారెస్పీ కాలువలో కారు బోల్తాపడి ముగ్గురు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## అసలేం జరిగింది..?

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్‌కు భార్య కృష్ణవేణి, కూతురు సాయి చరిత, కుమారుడు హర్షవర్ధన్ ఉన్నారు. ప్రవీణ్ హన్మకొండలో నివాసం ఉంటూ ఎల్ఐసీలో డవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. రెండో శనివారం, ఆదివారం సెలవుల ఉండటంతో ప్రవీణ్ భార్యాపిల్లలతో కలిసి స్వగ్రామం వెళ్లేందుకు హన్మకొండ నుంచి శనివారం ఉదయం సొంత కారులో బయలుదేరా రు. ఈక్రమంలోనే పర్వతగిరి మండలం కొంకపాక శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్దకు రాగానే ఛాతిలో నొప్పి వస్తుందని కారు ఆపాడు. చికిత్స కోసం తిరిగి వరంగల్ వైపునకు వెళ్లేందుకు ప్రయత్నించగా, గుండెనొప్పి ఎక్కువై కారు అదుపుతప్పి ఎస్సారె స్పీ కెనాల్‌లోకి దూసుకెళ్లింది. కారుతో సహా ప్రవీణ్, కృష్ణవేణి, ఇద్దరు చిన్నారులు నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు హుటాహుటిన తాళ్ల సాయంతో బయటకు లాగగా కృష్ణవేణి ప్రాణాలతో బయటపడగా, కుమారుడి మృతదేహం లభ్యమైంది. ప్రవీణ్‌తోపాటు కూతురు గల్లంతలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. కెనాల్‌లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. మధ్యాహ్నం తర్వాత కారుతోపాటు ప్రవీణ్, కూతురు మృతదేహాలను బయటకు తీశారు. ఈ ఘటనతో ప్రవీణ్ స్వగ్రామం మేచరాజుపల్లిలో తీవ్ర విషాదం అలుముకుంది.

ప్రాణంతీసిన
# చేపల వేట..

- నీట మునిగి ఇద్దరి మృతి
- మేచరాజుపల్లి శివారు కుమ్మరి కుంట చెరువులో ఘటన
- మృతులిద్దరిదీ పెద్దతండా..



భూక్య రాములు



భాదావత్ శేఖర్

అక్షరదర్బార్, మమబూబాబాద్ : చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పెద్ద తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్య రాములు (50), బాధావత్ శేఖర్ (20) శనివారం ఉదయం చేపలు పట్టేందుకు మేచరాజుపల్లి శివారులోని కుమ్మరి కుంట వద్దకు వెళ్లారు. లోతు అంచనా వేయకుండా వల వేసి చేపలు పడుతున్న క్రమంలో కుంటలో తొవ్విన లోతైన కందకంలో పడిపోయారు. ఈత రాకపోవడంతో నీట మునిగి ఊపిరాడక చనిపోయారు. స్థానికుల సాయంతో పోలీసులు మృతదేహాలను బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇద్దరి మృతితో పెద్ద తండాలో విషాదం అలుముకుంది.



సీజ్ చేస్తున్న బల్దియా అధికారులు

## డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

- రెండేళ్ల నుంచి పన్నులు చెల్లించని యాజమాన్యం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ సుబేదారిలోని డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ ను బల్దియా అధికారులు శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా బల్దియాకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ. 2.56 లక్షలు బకాయి ఉందని, పన్ను చెల్లించాలని కోరుతూ పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించ లేదని తెలిపారు. అనంతరం రెడ్ నోటీసు కూడా అందజేయడం జరిగిందని, అయినా స్పందించకపోవడం వల్ల కమిషనర్ ఆదేశం మేరకు సీజ్ చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో యూసఫోద్దీన్, ఆర్ఐ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్



అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయానికి చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసిందే.

## జామాయిల్ తోటలో చెలరేగిన మంటలు

మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది



అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని నాచారం గ్రామానికి చెందిన బంక శ్రీనివాస్, రమేష్ అనే రైతులకు సంబంధించిన 30 గంటల జామాయిల్ తోట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి దగ్ధమైన సంఘటన శుక్రవారం రాత్రి.చోటుచేసుకుంది. స్థానికుల, బాధిత రైతుల పూర్తి కథనం ప్రకారం.. శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు జామాయిల్ తోటలో నుంచి భారీగా పొగ చుట్టిముట్టి, మంటలు చెలరేగాయని తెలిపారు. వెంటనే భూపాలపల్లి అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పినట్లుగా తెలిపారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

అక్షర దర్బార్, ఆత్మకూర్ : పీఆర్టీయూ టీఎస్ ఆత్మకూరు అధ్యక్షుడు అబ్బు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించిన రోజున నిజమైన మహిళా దినోత్సవం అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పుల్ల నిర్మల కుమారి మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలు కూడా సమానంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రేసమ్మ, అనురాధ, ఉష, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాసవి, ఎంజేపీ ప్రిన్సిపాల్ అనిత, పీఆర్టీ నాయకులు జి భుజంగ రావు,శ్రీ ఎడ్ల ఉపేందర్ రెడ్డి,వేమారెడ్డి, బి సోమయ్య ఐత రాజు, కిరణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కాళీప్రసాద్ పరామర్శ..

అక్షర దర్బార్, సంగెం : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రజాజ్యోతి రిపోర్టర్ తండ్రి వేల్పుల రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న పరకాల బీజేపీ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా కాపులకనపర్తి గ్రామంలో సదిరం కర్ణాకర్ సతీమణి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.




## సీఎం సభకు తరలిన గ్రామైక్య సంఘాలు

అక్షర దర్బార్,మరిపెడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించిన ఇందిర మహిళ శక్తి ప్రారంభోత్సవం కార్యక్రమానికి మరిపెడ మండలం నుండి మహిళా సంఘాల సభ్యులు భారీగా తరలివెళ్లారు. బస్సులను స్థానిక తహసీల్దార్ సైదులు జెండా ఊపి ప్రారంభించారు.



# ఓరుగల్లు రుద్రమలు



- అతివలే ప్రగతి సారథులు
- జిల్లాలో ఉన్నతాధికారులంతా మహిళలే..
- కీలక శాఖలన్నింటిలో వారిదే హవా..
- అటు ప్రభుత్వంలోనూ క్రియాశీలక పాత్ర
- మంత్రి, ఎంపీ, మేయర్గా విశిష్ట సేవలు
- రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా వరంగల్ జిల్లాకు ప్రత్యేకత
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పోరాటాల ఖిల్లా వరంగల్ జిల్లాలో అతివలే అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. రాష్ట్రంలో మరెక్కడాలేని విధంగా కీలకమైన ఏ శాఖలో చూసినా మహిళా ఉన్నతాధికారులే దర్శనం ఇస్తున్నారు. జిల్లా పాలనలో అగ్రభాగాన నిలిచే కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఆర్వో విజయలక్ష్మి , జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ శాఖ ఆఫీసర్ సురేఖ, జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి సత్యవాణి, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగమణి, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) రాజమణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి... ఇలా ఒక్కరేమిటి జిల్లాలో ఉన్నతాధికారులంతా మహిళలే కావడం విశేషం. మరోపక్క ప్రభుత్వంలోనూ అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నారు. రాష్ట్రంలో ఇద్దరు మహిళా మంత్రులుండగా.. అందులో ఒకరైన కొండా సురేఖ వరంగల్ తూర్పు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నగర ప్రథమ పౌరురాలు మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య కీలక భూమిక పోషిస్తున్నారు. ఇక వరంగల్ జిల్లా అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ రాజకీయాల్లో తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారు.

### సత్యశారద స్ఫూర్తి..

పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద. 2008లో ఐఎఫ్ఎస్ అధికారిగా, 2009లో గ్రూప్ 1 ఆఫీసర్గా ఎంపికయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ సాధించారు. 2015లో ఐఏఎస్‌గా ప్రమోషన్ పొంది సేవలు అందిస్తున్నారు. వినూత్న ఆలోచనలతో విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. బాలికల సంక్షేమ వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా స్ఫూర్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

### ఫైర్ బ్రాండ్ కొండా..

ఫైర్ బ్రాండ్‌గా పేరు పొందిన కొండా సురేఖ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనదైన విశిష్టతను చాటుకున్నారు. మహిళా నేతగా రాష్ట్ర రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారు. 1999, 2004. 2008 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో మొదటిసారి మంత్రి అయ్యారు. 2014లో బీఆర్ఎస్‌లో చేరి వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో ఓడిపోయిన ఆమె.. తిరిగి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ సభ్యురాలిగా విజయం సాధించారు. రేవంత్ రెడ్డి క్యాబినెట్లో రెండోసారి మంత్రి పదవి అలంకరించారు.

## మహిళా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- వారి ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి : రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామని తెలిపారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

### మానేరు వాగు రోడ్డు గుంతల పూడ్చివేత



జేసీబీతో గుంతలను పూడ్చివేయిస్తున్న పోలీసులు

అక్షరదర్బార్, టేకుమట్ల:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులోని తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు దుండగులు జేసీబీతో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం కలిగేలా చేశారు. దీంతో పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు ప్రయాణానికి ఇబ్బంది పడుతున్న విషయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, స్థానికులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డులో ఏర్పడిన గుంతలను జేసీబీతో పూడ్చి రవాణా సాఫీగా కొనసాగే విధంగా చేయించారు. దీంతో రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు రెండు జిల్లాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు దగ్గరుండి ఈ పనులు పూర్తి చేయించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సానుకూలం
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ
- సెంట్రల్ మినిస్టర్‌ను హైదరాబాద్‌లో కలిసిన మంత్రులు సురేఖ, సీతక్క
- ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులపై వినతి
- సానుకూలంగా స్పందిచారన్న ఎంపీ కావ్య

## ఓఆర్ఆర్ చుట్టూ
# రైల్వే బైపాస్ లైన్..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే బైపాస్ లైన్లను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖతోపాటు వరంగల్ ఎంపీ కడియం కావ్య కలిశారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రుల విజ్ఞప్తికి కేంద్ర మంత్రి వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. డోర్నకల్–భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్‌లో ఉందని, నష్కల్–హసన్పర్తి–చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్‌గా మార్చాలన్న అంశాలన్నీ ప్రస్తావించామని తెలిపారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్ పోర్టు, టెక్స్‌టైల్ పార్క్ మధ్య రైల్వే లైన్‌పై పార్లమెంట్ సమావేశంలో చర్చించనున్నట్లు కావ్య తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ ఏర్పాటు సహా తదితర అంశాలపై కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశామని, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి సీతక్క, కొండా సురేఖ తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్
# డుమ్మా..

- కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు హాజరు
- ప్రజాభవన్‌లో అఖిల పక్ష భేటీ..
- అందరం ఏకం కావాలన్న డిప్యూటీ సీఎం భట్టి

అక్షరదర్బార్, హైదరాబాద్: కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ప్రజాభవన్‌లో అన్ని పార్టీల ఎంపీలతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్లను ఈ సమావేశానికి హాజరుకావాలని భట్టి విక్రమార్క ఇంతకు ముందే ప్రత్యేకంగా ఆహ్వానించారు. అయితే ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని వారు ఉపముఖ్యమంత్రికి భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. ఈసమావేశానికి అధికార కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం వద్ద పలు పెండింగ్లో ఉన్న అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకంకావాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయంలో చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్లు వివరించారు. సమావేశానికి రాని వారికి సైతం బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.



ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## సొంతింటి కలను
# నిజం చేస్తాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వర్ధన్నపేట మండలం కేంద్రంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్, అధికారులను, మహిళలను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు. పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని, త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని, ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించాలి

**టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్**



అక్షర దర్బార్,మరిపెడ : దశాబ్దాల తరబడి సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ అరకొర వేతనాలతో సాధారణ జీవితం గడుపుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం పక్కా గృహాలు అందించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మరిపెడ మండల ప్రెస్ క్లబ్ బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం కురవి వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడా నాగేందర్ మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడ్. శ్రీ కుమార్ , ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్ ,చింత వెంకన్న, బానోత్ ప్రవీణ్, గండి.నాగరాజు ప్రధాన కార్యదర్శి మహెందర్ , సహాయ కార్యదర్శి భాష్పంగు వెంకన్న, సిలువేరు.ఉపేందర్ కోశాధికారి డాక్టర్ డి ఎస్ రాజు, నిర్వహణ కార్యదర్శి బోడా శ్రీనివాస్,గౌరవ సభ్యులు అశోక్, షనావాజ్,సోమన్, ఈ సి మెంబర్స్ దేవరశెట్టి లక్ష్మీనారాయణ, సత్య శ్రీనివాస్ , షేక్ యాకూబ్ పాషా, అఫ్జల్ ఖాన్,అల వాల ఉమేష్ మరియు గౌరవ సభ్యులు పాల్గొన్నారు.




## పరకాల పీఎస్ లో మహిళా సిబ్బందికి సన్మానం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పోలీస్ స్టేషన్ లో ఉమెన్స్ డే సందర్భంగా పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పరకాల సతీష్ బాబు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళ కానిస్టేబుళ్లు శ్రీలత, సంధ్యారాణి, సంగీతను సత్కరించి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్ , శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుత నిర్మాణం
# కోటగుళ్ల దేవాలయం

- శిల్ప సంపద ముగ్దుల్ని చేసింది
- పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు



కోటగుళ్లను సందర్శించిన విద్యార్థులు

అక్షరదర్బార్, గణపురం: కోటగుళ్లు దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు అన్నారు. కాకతీయుల శిల్పకళ వైభవ సముదాయాల (కోటగుళ్ల)ను శనివారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కృతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతృత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు. చరిత్రను తెలుసుకోవడం వాటిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం(టౌన్, టెంపుల్ ట్యాంక్)గా కాకతీయుల కాలంలో గణపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘణపేశ్వరాలయ సముదాయం (కోటగుళ్ళు) ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, గణప సముద్రాల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు వారికి వివరించారు. కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమను ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కోటగుళ్లను సందర్శిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తల్లి కోసం వెళ్ళిన కూతురు అదృశ్యం

భీమదేవరపల్లి, అక్షర దర్బార్ : తల్లి ఆరోగ్యం బాగాలేదని చూడటానికి భర్త ఇంటి నుండి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన కొత్తకొండ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన దయ్యాల రవికి ఏడు సంవత్సరాల క్రితం స్వప్నతో వివాహం జరిగినది. గురువారం నాడు స్వప్న తన తల్లి ఆరోగ్యం బాగాలేదని చూడడానికి వెళ్ళింది. సాయంత్రం వరకు కూడా స్వప్న తల్లి ఇంటికి వెళ్లలేదు అని భర్త రవికి తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికిన ఫలితం లేకుండా పోయింది. భర్త రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్ సంగెం : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంగెం గ్రామానికి చెందిన గుండేడి భాస్కర్ కుటుంబానికి దాతలు క్వింటా బియ్యం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మునుకుంట్ల రవి రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పులి రాజశేఖర్ మునుకుంట్ల రవి, వల్లంపట్ల సంపత్ కుమార్, బిట్లసత్యనారాయణ, రొట్టె య్యాకయ్య ,కావటి సాంబయ్య, గుండేడి చిన్ని, గుండేడి రాజ్ కుమార్, ఎండి జబ్బర్ పాష, గుండేడి మధుకర్, మునుకుంట్ల రంజిత్, గుండేడి కృష్ణ, గుండేటిబంటి పాల్గొన్నారు.



# నర్సంపేట ఆర్టీసీ బస్సు డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : ఆర్టీసీ నర్సంపేట బస్ డిపోలో మహిళా ఉద్యోగులతో కలిసి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలు, పలు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ, బాల వికాస సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. అనంతరం, మహిళా ప్రయాణికులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఎంఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజీమార్గమే మేలు

- మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు
- తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం

అక్షరదర్బార్, హనుమకొండ : సామాజికవర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, వివి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ.. చిన్నచిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కులపెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజుల్లో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, ములుగు, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర, రిజ్వానా భాషా షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఎస్పీలు సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ ఉమెన్స్ డే..

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు




అక్షరదర్బార్, హన్మకొండ: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పై ఫిర్యాదులను ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు



అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పై అజ్ఞాత వ్యక్తుల ఫిర్యాదులను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధికార ప్రతినిధి, టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు ధ్వజమెత్తారు. పాలకుర్తి ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కు అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదుపై శనివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అజ్ఞాత ఫిర్యాదులతో ఎమ్మెల్యే ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, దీని వెనుక పలు శక్తుల కుట్రలు దాగి ఉన్నాయని గ్రహించినంత అవివేకులు ఎవరూ లేరన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్లో అయోమయం సృష్టించేందుకు పలు శక్తులు చేస్తున్న పన్నాగాలు గమనిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఐదు శాతమైనా వ్యతిరేకత ఉన్నట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. అధికారం కోల్పోయిన గులాబీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవబోతున్నామని భ్రమల్లో ఉన్నారన్నారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని, ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినా గులాబీ నాయకులకు బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. అజ్ఞాత ఫిర్యాదులతో ప్రజల్లో అయోమయం సృష్టిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# సంగెం మండలం జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక...

అక్షర దర్బార్, సంగెం : మండలంలో జర్నలిస్టుల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వేల్పుల అనిల్ యాదవ్(ప్రజాజ్యోతి), అధ్యక్షుడిగా పుల్ల సతీష్(అక్షర విజేత), ప్రధాన కార్యదర్శిగా భాషిపాక రాములు(ఉదయం), ఉపాధ్యక్షులుగా ఐత కుమారస్వామి(శుభోదయం), సిద్ధ నాగరాజు(పబ్లిక్ న్యూస్), ముదురుకోలా సందీప్(ప్రజా ప్రతిభ), కోశాధికారిగా మచ్చిక వీరస్వామి గౌడ్(సూర్య), సెక్రటరీగా తండా వినయ్(స్పాట్ వాయిస్), సభ్యులుగా రాజేశ్వరావు(అక్షర దర్బార్), మందపూరి బలరాం(తెలంగాణగళం), మంద వేణు(ప్రజాపక్షం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915